

చంద్రబాబుపై దాడి అమానుషం

కవిటి : ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరులో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు కర్రలు, రాళ్లతో దాడి చేయడం అమానుషమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతోనే వైసిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. టిడిపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలా దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి దాడులు ఎన్ని జరిగినా తాము భయపడమని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి టైమ్ దగ్గర పడిందని హెచ్చరించారు. పుంగనూరులో జరిగిన విధ్వంసంపై దర్యాప్తు చేసి బాధ్యులపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కునుకు కరువాయే..!

- పెరుగుతున్న నిద్రలేమి బాధితులు
- యుక్త వయు వారిలో ఆందోళనకర స్థాయి
- అతిగా స్మార్ట్‌ఫోన్ వినియోగమే కారణం
- జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు

ఆకలి రుచి ఎరుగదు... నిద్ర సుఖమెరుగదు అనేది నానుడి. కంటి నిండా నిద్రపోతే ఆరోగ్యంగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ ప్రస్తుత సమాజంలో నిద్రపట్టకపోవడం సమస్యగా పరిణమిస్తోంది. బెడ్ రూమ్‌లో సకల సౌకర్యాలున్నా, కంటి మీద కునుకు రావడం లేదనే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రశాంతంగా నిద్రపట్టక ఎంతోమంది విలవిల్లాడుతున్నారని నిపుణులు చెప్తున్నారు. జీవనశైలిలో మార్పులతో నిద్రలేమి సమస్యలు పెరుగుతున్నాయంటున్నారు. నగరంలో ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో ఎక్కువ మంది 40 ఏళ్లలోపు వారేనని చెప్తున్నారు.



SUNDAY SPECIAL

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నిద్రలేమితో వైద్య నిపుణులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య పెరిగింది. వీరిలో విద్యార్థులు, ఉద్యోగులు, మధ్య వయస్కుల వారు ఉంటున్నారు. గతంతో పోలిస్తే యువత ఈ సమస్య బారిన పడుతుండడం ఆందోళనకరమని నిపుణులు పేర్కొంటున్నారు. చికాకు, కోపం, ఇరిటేషన్ తదితర లక్షణాలు వారిలో కనిపిస్తున్నాయని, తలనొప్పితో బాధపడుతున్నారని చెప్తున్నారు.

నిద్ర సమస్యకు కారణాలు ఇవే...

నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్న వారిలో 80 శాతం మంది సెల్‌ఫోన్ చూస్తూ ఉండడం, రోజులో పది గంటలకు పైగా కంప్యూటర్, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ వినియోగిస్తుండడమే కారణమంటున్నారు. గంటల తరబడి సెల్‌ఫోన్ వినియోగించే యుక్త వయస్కుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని చెప్తున్నారు. మరికొందరిలో అవసరానికి మించిన ఆలోచనలు, ఆర్థికపరమైన ఇబ్బందులు కారణంగా పేర్కొంటున్నారు. నిద్రలేమితో బాధపడే ప్రతి ఐదుగురిలో నలుగురి సమస్యకు సెల్‌ఫోన్, కంప్యూటర్, ట్యాబ్ వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అతి వినియోగమే కారణంగా తేలిందంటున్నారు.

బైక్ నడుపుతున్నప్పుడు ఏకాగ్రత కోల్పోయినా, చిన్న విషయానికి కోపం, చిరాకు వస్తున్నా... క్రమేణా ఊబకాయులుగా మారుతున్నా... ఆందోళనగా అనిపిస్తున్నా.. నిద్రలేమి గానే భావించాలి. ఈ తరహా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. పగలంతా కష్టపడి పనిచేసిన శరీరానికి విశ్రాంతి ఎంత అవసరమో, మెదడుకు కూడా అంతే విశ్రాంతి అవసరం. మనిషి శరీరతత్వాన్ని బట్టి రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరం.

ఇబ్బందులు ఇవీ...

నిద్రలేమితో బాధపడే వారిలో అనేక సమస్యలు తలెత్తుతాయి. అలసట, పనిపై దృష్టిసారించలేకపోవడం, ఏకాగ్రత తగ్గడం, చికాకు, కోపం, హైపర్ టెన్షన్, షుగర్, ఒబేసిటీ, మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి కోల్పోవడం ప్రధానమైనవి. కొందరిలో తీవ్రమైన తలనొప్పి, కళ్లల్లో మంట, ఇరిటేషన్ వస్తుంటాయి. కారు, బైక్‌పై వెళ్లేటప్పుడు ఎవరైనా ఎదురుగా వస్తే కంగారు, ఆలోచనల్లో మార్పు, చిన్న విషయానికే ఆందోళనకు గురవడం, వేగంగా నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటి సమస్యలకు గురవుతున్నారు. అనేక మందిలో లైంగిక సామర్థ్యం దెబ్బతింటోంది.

నిద్రకు చిట్కాలు

నిద్రపోయే ప్రదేశంలో చీకటిగా ఉండాలి. వెలుతురు కళ్లపై పడకుండా జాగ్రత్త వహించాలి. వీలైనంత వరకు నిద్రకు ఉపక్రమించే గంట ముందుగానే టివి, సెల్‌ఫోన్, కంప్యూటర్లకు దూరంగా ఉండాలి. టీ, కాఫీలు తాగకూడదు. యోగా, నడక, వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. మెడిటేషన్‌తో శరీరంపై పట్టు సాధించాలి. అనవసర ఆందోళనలు వీడాలి. మంచి పుస్తకం చదువుతూ ఉపక్రమిస్తే గాఢ నిద్ర పడుతుంది. ఇంట్లో వైఫై కనెక్షన్ ఉంటే రాత్రి ఎనిమిది గంటలకే ఆఫ్ చేయాలి.

ఎక్కువ మందిలో సమస్య



నిద్ర రావడం లేదని ఎక్కువ మంది వస్తున్నారు. దీనికి కారణాలు ఏమిటని తెలుసుకుంటే అతిగా స్మార్ట్‌ఫోన్ వినియోగమేనని తేలింది. మరికొందరిలో అనవసర ఆలోచనలు, పనిఒత్తిడి, తెల్లవారుజాము వరకు నిద్రపోకవడం కారణాలు. ఆరోగ్యవంతమైన జీవనానికి కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటలు నిద్ర అవసరం. చాలామంది ఐదు గంటలు కూడా విశ్రాంతి తీసుకోవడం లేదు. దీంతో నిద్రపట్టకపోవడమనే సమస్య ఎదురవుతుంది. ఎన్ని పనులున్నా రాత్రి 11 గంటల్లోగా పూర్తి చేసుకోవాలి. రాత్రిళ్లు ఉద్యోగాలు చేసేవాళ్లు పగటి పూట ఇతర వ్యాపకాలు పెట్టుకోకుండా ఎక్కువ సమయం నిద్రపోవాలి.

**- డాక్టర్ సాయిలహరి, మానసిక వైద్యులు
జెమ్స్ హాస్పిటల్, రాగోలు**



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

వైద్య విద్యను పేదలకు దూరం చేసే కుట్ర

- 107, 108 జిఒలను రద్దు చేయాలి
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి హరీష్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వైద్య విద్యను పేదలకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్ విమర్శించారు. అందులో భాగంగానే 107, 108 జిఒలను విడుదల చేసి బహిరంగ మార్కెట్‌లో వైద్య విద్యను అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. 107, 108 జిఒలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని సూర్యమహల్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యార్థులు శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో వైద్య సీట్లు అమ్మకానికి పెట్టిందన్నారు. మెడికల్ కాలేజీల్లో 107, 108 జిఒలను తీసుకొచ్చి వైద్య విద్యను సామాన్యులకు దూరం చేయాలని చూస్తోందన్నారు. గతేడాది రాష్ట్రంలో 68 వేల విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైతే, 48 వేల విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వారందరికీ వైద్య కళాశాలల్లో సీట్లు వస్తాయని ఆనందపడ్డారన్నారు. 107, 108 జిఒల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఐదు వైద్య కళాశాలల్లో ప్రైవేటు యాజమాన్యాల తరహాలో సీట్లను కేటగిరీలుగా విభజించి 50 శాతం జనరల్ కేటగిరీగా 35 సీట్లను బి కేటగిరీగా, 15 శాతం సి కేటగిరిలో చేర్చి ధరలు నిర్ణయించారని తెలిపారు. బి-క్యాట్‌కు రూ.12 లక్షలు, సి-క్యాట్‌కు రూ.20 లక్షల ఫీజులు వసూలు చేసేందుకు నిర్ణయిస్తూ జిఒలు ఇచ్చారన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజులు పెంచడం వల్ల పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక చదువుకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జిఒలు రద్దు చేయకపోతే విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.చందు, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



హైవేపై నో పార్కింగ్

- నిబంధనలు అతిక్రమిస్తే అపరాధ రుసుము
- రోడ్డు ప్రమాదాలను నివారించాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జాతీయ రహదారిపై వాహనాలను పార్కింగ్ చేయరాదని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ స్పష్టం చేశారు. జిల్లాలో పోలీస్, రవాణా, ఆర్అండ్‌బి, జాతీయ రహదారి శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 172 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉందని, అందువల్ల ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిబంధనలు అతిక్రమించిన వారికి, తప్పుడు మార్గంలో వెళ్లే వాహనదారులకు అపరాధ రుసుము విధించాలని హైవే అధికారులను ఆదేశించారు. అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలకు గల ప్రధాన కారణాలన్నారు. హైవేపై స్పీడ్ లిమిట్ బోర్డులను ఇరువైపులా ఏర్పాటు చేయాలని సూచించారు. అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల సంభవించే ప్రమాదాలపై వాహన డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రేడియం స్టడ్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువగా ప్రమాదాలు సంభవించే స్థలాలైన చిలకపాలెం, కోష్ట తదితర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలు పనిచేసేలా చూడాలని, బారికేడ్లు, సమాచారం బోర్డులు, హైమాట్స్ లైట్లు, అతి వేగాన్ని నియంత్రించడం ద్వారా చాలావరకు రహదారి ప్రమాదాలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.

జిల్లాలో స్వీయ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు గుర్తించామని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. హైవేపై ఆగి ఉన్న వాహనాలను తగలడం, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మరిన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైవేలపై డ్రమ్ములను ఏర్పాటు చేసి, వేగాన్ని నియంత్రిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు.

ఉప రవాణా కమిషనర్ ఎం.శివరాం ప్రసాద్ ఈ ఏడాది జనవరి నుంచి ఈనెల నాలుగో తేదీ నాటికి 350 రహదారి ప్రమాదాలు సంభవించాయని చెప్పారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రమాదాలను నివారించనున్నట్లు వివరించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ మురళీకృష్ణ, జాతీయ రహదారుల సైట్ ఇంజినీర్ మహేష్, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వర్, ఎంవిఐపి గంగాధరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ సుధాకర్, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, ఇతర శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 2 నుంచి ఆడుదాం ఆంధ్ర

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్టోబరు 2 నుంచి నవంబరు 8వ తేదీ వరకు పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. గ్రామ సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి వరకు ఐదంచెల్లో యువతీ యువకులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నామన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ విభాగాల్లో గ్రామ సచివాలయ స్థాయి నుంచి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామస్థాయిలో విజేతలకు స్పోర్ట్స్ కిట్‌లను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. క్రీడల నిర్వహణపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 30 మండలాల్లో 8 నియోజకవర్గాల్లో మైదానాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు. క్రీడల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని, అన్ని శాఖలు సమన్వయంతో పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలకు పోటీలకు సంబంధించిన సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామ సచివాలయ స్థాయిలో విజేతలకు స్పోర్ట్స్ కిట్స్‌తో పాటు మండల స్థాయిలో పోటీలకు అర్హత సాధిస్తారని చెప్పారు. మండల స్థాయి విజేతలకు నగదు బహుమతితో పాటు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు.

నియోజకవర్గ స్థాయి విజేతలకు నగదు బహుమతితో పాటు జిల్లా స్థాయిలో పాల్గొనేందుకు అర్హత లభిస్తుందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు నగదు పురస్కారంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత లభిస్తుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబరు 1నుంచి 7వ తేదీ వరకు విశాఖలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 17ఏళ్లు పైబడి ఉండాలని స్పష్టం చేశారు. ఆడుదాం ఆంధ్ర పోటీలకు లోగో, మస్కట్ తయారు చేసేందుకు విద్యార్థుల్లో పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని రూపకల్పన చేసిన వారు ఈనెల 7వ తేదీలోగా ఆన్‌లైన్‌లో లోగో, మస్కట్ పంపిస్తే అందులో ఉత్తమ లోగోను, మస్కట్‌ను ఎంపిక చేస్తారని చెప్పారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.ఓబులేసు, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, సమగ్ర శిక్ష ఎపిసి జయప్రకాష్, గృహనిర్మాణ సంస్థ పీడీ గణపతి, చీఫ్ కోచ్ శ్రీధర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్వరితగతిన వినతుల పరిష్కారం

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - ఆమదాలవలస

నియోజకవర్గ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు, మున్సిపాల్టీ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి కనీస మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలోని కనీస వసతుల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు సచివాలయాల పరిధిలో చేపట్టిన పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు చేరాయో, లేదో తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. నియోజకవర్గ పరిధిలోని 87 సచివాలయాల్లో 52 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఆమదాలవలస మండలంలో పది సచివాలయాలు, మున్సిపాలిటీ పరిధిలో 11 సచివాలయాలు, పొందూరు మండలంలో 14, సరుబుజ్జిలి మండలంలో 8, బూర్జ మండలంలో తొమ్మిది సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు వినతులను ఆయా గ్రామాల పరిధిలో ప్రజలు అందజేశారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. కనీస వసతుల కల్పనకు ప్రతి సచివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించినట్లు గుర్తు చేశారు. అవసరం ఉన్న చోట చేపట్టే పనులకు ఈ నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. కొన్ని సచివాలయాల పరిధిలో ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టామన్నారు. మిగిలిన సచివాలయాలు పరిధిలో అవసరమయ్యే పనులను గుర్తించాలని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో విద్యుత్‌శాఖ ఇఇ సత్తారు బయ్యన్నాయుడు, మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, ఎంపిడిఒలు హరిహరరావు, రవి, మురళీమోహన్, వాసుదేవరావు ఎంపిపి ప్రతినిధులు కె.బి.జి సత్యనారాయణ, నాగేశ్వరరావు, జెడ్‌పిటిసిలు రామారావు, సురవరపు నాగేశ్వరరావు, వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఎ.ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇపిడిసిఎల్ ఎఇలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

శ్రీకాకుళంలో పోలీస్ యాక్ట్-30

ప్రజాశక్తి - శ్రీకాకుళం



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో ఈనెల రెండో తేదీ నుంచి సెప్టెంబరు ఒకటో తేదీ వరకు పోలీస్ యాక్ట్-30 అమల్లో ఉంటుందని డిఎస్‌పి వై.శృతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనియన్లు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీస్ అధికారుల అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

గాలి మేడలు... నీటిమూటలు



నేటి కార్పొరేటీకరణ వ్యవస్థలో ప్రజల జీవనోపాధి, ఉపాధి కల్పనా అభివృద్ధి ప్రణాళికలు మటుమాయమయ్యాయి. ప్రజల దృష్టి కోణంలో కాకుండా రాజకీయ దృష్టితో కార్పొరేట్‌శక్తులు ప్రత్యక్షంగా పరిపాలించే రోజులు వచ్చేశాయి. నేతలు గాలిలో మేడలు కడతాం, నీటిమూటలు అందిస్తామని ఆచరణలో చెప్పకనే చూపించే పరిస్థితి చూస్తున్నాం. ఈ నేపథ్యంలోనే నిన్నటి చంద్రబాబు పాలన, నేటి జగన్ పాలనను బేరీజు వేసుకుని చూస్తే దొందూదొందే అన్న చందంగానే రెండు ప్రభుత్వాలు పనిచేశాయి, చేస్తున్నాయన్నది జిల్లాలో కానరాని ప్రగతికి అద్దం పడుతోంది. చంద్రబాబు నాయుడు నేడు ప్రాజెక్టుల బాటతో ఎన్నికల యాత్రను ప్రారంభించారు. జిల్లాకు కూడా రానున్నారు. ఆయన ఐదేళ్ల పాలనలో జిల్లాలో గాలిలో మేడలు కట్టి ప్రజలకు అందని స్థాయిలో శుష్క వాగ్దానాలు చేయడం చరిత్ర చెప్తోంది. వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో చట్టాలను తుంగలో తొక్కి మానవత్వం లేని పాలన సాగింది. నిర్వాసితుల పునరావాసం, పరిహారం పూర్తి చేయకుండానే బుల్డోజర్లను పెట్టి ఇళ్లను ధ్వంసం చేయడం, పంట పొలాలను నాశనం చేయడం చూశాం. నేరడి బ్యారేజీని నిర్మించి ఇచ్ఛాపురం వరకు నీటిని తీసుకెళ్తామని ప్రగల్భాలు పలికిన నేతను చూశాం. ఆఫ్‌షోర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి నిధులివ్వడం మానేశారు. కాంట్రాక్టర్ బిల్లుల బకాయిల కోసం అధికార పార్టీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ గడ్డాలను పెంచడం, మౌన దీక్షలు పాటించడం చరిత్రలో చెరిగిపోదు. నారాయణపురం కాలువలు ఆధునీకరణ చేస్తామని చెప్పి పనులు చేపట్టారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా పనులను నిలిపివేసి వెళ్లిపోయిన చరిత్ర ఉంది. వంశధార, నాగావళి అనుసంధానం నినాదంగానే ఆయన పాలనలో మిగిలిపోయింది. అంతకుముందు పాలనలో పిల్ల కాలువల నిర్మాణానికి ఇంకా 800 ఎకరాల భూసేకరణ మిగిలి ఉండగానే జాతికి అంకితం అంటూ ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం చూశాం. జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే సుజల స్రవంతి అతీగతి లేకుండా పోయింది. గత పాలనలో ప్రాజెక్టు పనులన్నీ ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి చందంగానే ఉన్నాయి. జిల్లాల అభివృద్ధి ప్రణాళికలను శాసనసభలోనే ఆర్భాటంగా ప్రకటించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీకి కనీసం శంకుస్థాపననైనా చేయని అభివృద్ధి నిరోధక పాలన చూశాం. జిల్లా అభివృద్ధికి గాలిలో మేడలు కట్టి ప్రజలను వంచించడం చూశాం. చివరకు ఆ పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టిన నీరు-చెట్టు పనులకు రూ.300 కోట్లు చెల్లించకపోవడం చూశాం.

ఇప్పుడు జగనన్న పాలన ముగింపు దశకు వచ్చేసింది. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న చందంగా ప్రాజెక్టు పనులన్నింటినీ పూర్తిగా పడకేసి, బటన్ నొక్కే పాలనకు పరిమితం కావడం చూస్తున్నాం. ఏడాది కిందట జిల్లాకు వచ్చి సిఎం హామీలను గుప్పించారు. సుమారు రూ.1500 కోట్లు ఇవ్వనున్నట్లు ఆర్భాటంగా ప్రకటించినా, నేటికీ రూపాయి అయినా జిల్లాకు రాలేదు. జగన్ చెప్పేవన్నీ కాసుల మూటలు కాదు, నీటిమూటలై పోయాయన్నది అనుభవం. నేరడి బ్యారేజీ నిర్మాణంపై ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన వెంటనే, దాని చరిత్ర తెలియక జిల్లాకు వచ్చి శంకుస్థాపన చేస్తానని ప్రకటించడం చూశాం. ఆ తర్వాత భువనేశ్వర్ వెళ్లి ఒడిశా ముఖ్యమంత్రిని కలిసి వచ్చిన తర్వాత నీరుగారిపోవడం చూశాం. ఇది అయ్యే పనికాదని ఎత్తిపోతల పథకంతో సోంపేట వరకు నీటిని తీసుకుపోతామని ఆర్భాటంగా ప్రకటించడం చూశాం. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ.189 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు రూ.855 కోట్లతో రివైజ్డ్ చేసి యుద్ధప్రాతిపదికన పనుల అంచనాలు వేసి నిధులు మంజూరు చేపడతామని ముఖ్యమంత్రి మాటల్లో యుద్ధం, ఆచరణలో శాంతిని అమలు చేయడం చూశాం. ముఖ్యమంత్రి రాజకీయ ప్రవేశంతో మాట తప్పను, మడమ తిప్పను అన్న నినాదాన్ని వినిపించారు. ఆ నినాదం రాజకీయ ప్రయోజనాల కోసం తప్ప ప్రజా ప్రయోజనాల కోసం కాదని అనుభవంలో తేలిపోయింది. చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో, కాంట్రాక్టర్లు న్యాయస్థానాలను ఆశ్రయించిన చరిత్ర కొత్తగా ఆవిర్భవించింది. అందుకే కొత్తగా టెండర్లు పిలిచినప్పుడు బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించబోమని ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉంటుందని నిబంధనల్లో షరతు విధించడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత. నిర్బంధాలు, ఉద్యమాల అణచివేత నియంతృత్వ ధోరణులు చంద్రబాబు పాలనతో సరిసమానంగా ఉన్నాయి.

- సత్తారు భాస్కరరావు



మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- సోంపేట

మత్స్యకారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోంపేటలోని ఒక ప్రయివేట్ కళ్యాణ మండపంలో మత్స్యకారులు, అగ్నికుల క్షత్రియులతో జగనన్న మత్స్యకారుల సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో మత్స్యకారులు వేట సమయంలో మృతి చెందిన వారికి నష్టపరిహారం అందించలేదని అన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో వేట సమయంలో మత్స్యకారులు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.పది లక్షలు నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. వేట నిషేధ సమయంలో గత ప్రభుత్వం రూ.4 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చినా చెల్లించిన దాఖలాలు లేవన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అండగా ఉంటుందని అన్నారు. జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఆధునిక వేట పద్ధతులు లేనందున ఇక్కడ మత్స్యకారులు చెన్నయ్, గుజరాత్ వంటి సుదీర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. వారి కోసం ఇద్దువానిపాలెం, బారువ తదితర ప్రాంతాల్లో హార్బర్లు జట్టిలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు.



బ్యాడ్మింటిన్ ఆడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ఆటలతోనే మానసికోల్లాసం

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నిత్యం పని ఒత్తిడిలో ఉండే న్యాయవాదులకు, జిల్లా కోర్టు ఉద్యోగులకు ఆటలు ఎంతో మానసిక శారీరక ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా జడ్జి అహ్మద్ మౌలానా అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన శాంతినగర్ కాలనీలో ఉన్న ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ పోటీల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడితో కలిసి బ్యాడ్మింటెన్ ఆడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యారావు మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఆటల పోటీలు 14 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాలుగో అదనపు జడ్జి ఎస్.ఎం.ఫణికుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, న్యాయవాదులు గేదెల వాసుదేవరావు, జి.లక్ష్మి, భైరి దామోదరరావు, సనపల హరి, స్పోర్ట్స్ కార్యదర్శి గంగు భాస్కరరావు, పైడి విశ్వేశ్వరరావు, హరిప్రియ, జి.అనిల్‌కుమార్, ఆర్.కుసుమ, మజ్జి సుదాబాల, గొద్దు భాగ్యలక్ష్మి, కె.సత్యవాణి, పి.పద్మజ పాల్గొన్నారు.

కోరం లేకుండా మండల సమావేశం

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

టెక్కలి మండల పరిషత్ సర్వసభ్యుల సమావేశాన్ని కోరం లేకుండా ఎంపిపి అట్లా సరోజనమ్మ అధ్యక్షతన ఆరుగురు ఎంపిటిసిలతో శనివారం నిర్వహించారు. ఎంపిటిసి గుంట రాజేష్, జనపాన జయలక్ష్మి, జన్ని మంగమ్మ, రౌతు బృందావతి, బమ్మిడి కూర్మారావు, సత్తారు ఉషారాణిలు సభలో ఉన్నారు. మిగతా ఎంపిటిసి సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి మాట్లాడుతూ ప్రతి ఎంపిటిసికీ సమానంగా నిధులు పంపిణీ చేస్తున్నామని, అందులో వివక్షత లేదని అన్నారు. కాలువలకు రూ.60 లక్షలు మంజూరయ్యాయని, వాటిని సర్దుబాటు చేసి పనులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇకి సూచించారు. అలాగే విద్యుత్ స్తంభాలను లేవని గడపగడపకు తిరుగుతుంటే ప్రజలు వినతులు అందజేస్తున్నారని, స్తంభాలు మంజూరుకు ప్రతిపాదన తయారు చేయాలని విద్యుత్‌శాఖ ఎఇకి సూచించారు. వ్యవసాయ శాఖలో విత్తనాలు, ఎరువులు ఎటువంటి రైతులు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ చేయాలని వ్యవసాయశాఖ గోకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ హనుమంతు వెంకటరమణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్తారు సత్యం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



బహిష్కరించిన ఎంపిటిసిలు

ఎంపిటిసిల బహిష్కరణ

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నుంచి వైస్ ఎంపిపి మన్నేల కిషోర్‌తో ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, పోలాకి ఫాల్గుణరావు, యర్ర సుజాత, బసవల సంధ్యారాణి, చింతాడ శ్రీలత బహిష్కరించారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు తమకు సమాచారం లేకుండా నిర్వహిస్తూ ప్రోటోకాల్ పాటించడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు దుర్వినియోగం జరిగాయని ఆరోపించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుంచి నాలుగు బోర్లు మంజూరు చేయిస్తే... జెడ్‌పిటిసి దువ్వాడ వాణి వాటిని నిలుపుదల చేశారని అన్నారు. దీంతో అందరూ ప్రాదేశికలోకి వెళ్లలేకపోతున్నామని, ఎక్కడ సమస్యలు అక్కడే వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిర్యాదు చేస్తే ఫోన్ ఎత్తడం లేదు

ప్రజాశక్తి- కవిటి

మండలంలో ఇప్పుడిప్పుడే పొలం పనులు జరుగుతుంటే ఇలాంటి సమయంలో ఉపాధి పనులు చేపడితే ఇక రైతుల పని ఎవరు చేస్తారని పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజు సాహు ఎపిఒ భాస్కరరావుని ప్రశ్నించారు. ప్రజలకు పనిలేని సమయంలో, ప్రజలు తమకు పని కావాలని అడిగిన సందర్భంలో ఉపాధి హామీ ద్వారా వారికి పని కల్పించాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎంపిపి కడియాల పద్మ అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. ఎన్‌ఆర్‌జిఎస్, విద్యుత్ శాఖల తీరుపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. దేవరాజు సాహు మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది ఇటీవల మాణిక్యపురం పంచాయతీలో ఒడియా ప్రజలను, భాషను కించపరిచే విధంగా మాట్లాడారని, దానికి పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని అన్నారు. ఇకపై ఇలాంటివి జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయని ఎపిఒ భాస్కరరావుని హెచ్చరించారు. ఎంపిటిసి సభ్యుడు దుద్ది సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌జిఎస్ ద్వారా అందించే కొబ్బరి మొక్కలు నాటేందుకు తీసే గాతలు ఉపాధి హామీ ద్వారా చేపట్టాలని కోరారు. అలాగే వ్యవసాయ పనులకు ఉపాధి హామీ అనుసంధానం చేస్తే రైతులకు మేలు చేకూరుతుందని సూచించారు. మరోవైపు విద్యుత్‌శాఖ ఎఇ నేతాజీ తీరుపై వైస్ ఎంపిపి పూడి నేతాజీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ శాఖ పనితీరు బాగులేదని, కనీసం దాని గురించి మాట్లాడుదామని ఎఇకి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. పొలం పనుల సమయంలో రోజంతా విద్యుత్ నిలిపివేసి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా ఎఇ పనితీరు మార్చుకోవాలని సూచించారు. అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖలపై సమీక్షించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, ఎఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, తహశీల్దార్ పి.శేఖర్, ఎంపిడిఒ సూర్యానారాయణరెడ్డి, మండల పరిషత్ ఎఒ కె.శ్రీనివాసరావు, సంతోష్, ఆర్‌ఐ రమణమూర్తి పాల్గొన్నారు.



ప్రశ్నిస్తున్న పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజు సాహు

పామాయిల్ సాగుపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

రైతులు పామాయిల్ సాగుపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలో చిన్నాసున్నపురంలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శనివారం పాల్గొని వాటిని నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యానశాఖ అధికారి శంకర్ దాస్ మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటల వైపుకు మొగ్గు చూపాలని అనానరు. ఉద్యాన పంటల ద్వారా మాత్రమే తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ప్రతిఫలాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. పామాయిల్ సాగు వైపుకు రైతులు అడుగులు వేయాలన్నారు. పామాయిల్ సాగు వల్ల ఎకరాకు రూ.లక్ష వరకు నికర ఆదాయం పొందవచ్చు అని అన్నారు. ఎకరాకు 57 మొక్కల వరకు నాటుకోవాలని, మొక్కల మధ్య దూరం 9 మీటర్లు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ నాటుకునే విధానం త్రికోణ ఆకృతిలో నాటుకోవాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మొక్కకు నీరు అందించాల్సి ఉంటుందన్నారు. మొక్క పూత పిందే, కాయ దశలో 200 లీటర్లు నీరు రోజు ఇవ్వాలన్నారు. ఈ పంటలో అంతర్భాగంగా మిర్చి, పొగాకు, అల్లం, అనాస, చెరుకు, పసుపు వంటి పంటలను పండించుకోవచ్చునని అన్నారు. డ్రిప్పు వేసుకునే రైతులకు 90 రాయితీపై పరికరాలు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, ఎంపిడిఒ చంద్రకుమారి, మండల ఎఒ దానకర్ణుడు, సర్పంచ్ ఆదిలక్ష్మి, పామాయిల్ సాగు మేనేజర్ వీరబాబు, గ్రామ ఉద్యాన సహాయకులు దుక్క శరత్‌కుమార్, రెడ్డి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.



పామాయిల్ మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

'జగనన్నకు చెబుదాం'పై సమీక్ష

మెళియాపుట్టి : స్పందనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారునికీ సమగ్ర సమాచారం అందించాలని మండల ప్రత్యేక అధికారి టి.భవానీశంకర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో శనివారం సమీక్షించారు. అలాగే ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎంఇఒ ఎస్.దేవేందరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.వైకుంఠరావు, హెచ్‌ఎం మణిమాల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయాన్ని ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు వి.తిరుపాల్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆలయంలో స్వామి వారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివేటి మండపంలో ఆయన శేష వస్త్రాన్ని కప్పి చిత్రపటాన్ని ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేశారు. ఆయనతో పాటు డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్ ఉన్నారు.

సమాచార శాఖ పిఆర్ఒ మృతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



మూర్తి (ఫైల్)

జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పిఆర్ఒ రఘుపాత్రుని రమణమూర్తి (54) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు విధులు నిర్వహించిన ఆయన భోజనానికి నగరంలోని గొంటివీధిలో ఉన్న ఆయన స్వగృహానికి వెళ్లారు. భోజనం అనంతరం అక్కసారిగా గుండెపోటు రావడంతో ఇంట్లోనే కుప్పకూలిపోయారు. ఆస్పత్రికి తరలించే లోపే తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం ఇచ్ఛాపురం. 2019లో సమాచార శాఖలో చేపట్టిన తాత్కాలిక ఉద్యోగ నియామకాల్లో పిఆర్‌ఒగా విధుల్లో చేరారు.

మంత్రి ధర్మాన దిగ్భ్రాంతి

రఘుపాత్రుని రామమూర్తి ఆకస్మిక మృతిపై రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతిపై తన సంతాపాన్ని ప్రకటించారు. శిష్టకరణ సంఘానికి జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన మృతి తీరని లోటని సంఘం నాయకులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు, డబ్బీరు శ్రీనివాస్, డాక్టర్ బగ్గాం శ్రీనివాస పట్నాయక్, బలివాడ మల్లేశ్వరరావు, ఆర్.వి.ఎస్.శర్మ, సదాశివుని కృష్ణ, ఉరిటి కిరణ్‌బాబు, పెదపింకి రాంకుమార్‌లు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలుబుచ్చారు.

పశువుల వ్యాన్ పట్టివేత

కొత్తూరు : బత్తిలి నుంచి కొత్తూరు వైపు అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్‌ను కర్లెమ్మ వద్ద పట్టుకున్నామని ఎస్ఐ ఎం.గోవిందరావు తెలిపారు. కర్లెమ్మ వద్ద శనివారం తనిఖీలు నిర్వహిస్తుండగా... వ్యాన్‌లో 13 పశువులను తీసుకుని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించామని, పశువులను గోశాలకు పంపించినట్లు తెలిపారు.



హెల్మెట్ అందజేస్తున్న సిఐ ఈశ్వర చంద్రప్రసాద్

హెల్మెట్‌తో ప్రాణ రక్షణ

ఇచ్ఛాపురం : ప్రతి ద్విచక్ర వాహనదారుడూ హెల్మెట్ ధరించాలని, దీంతో ప్రాణ రక్షణ కలిగిస్తుందని సిఐ ఈశ్వర్ చంద్ర ప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి వద్ద స్కై డ్రాప్ వాటర్ ప్లాంట్ కూడలి వద్ద శనివారం వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. అలాగే వాహనదారుల వద్ద అన్ని ధ్రువపత్రాలూ తప్పనసరిగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. నెమ్మదిగా వాహనాలనూ నడుపుతూ సురక్షంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. మలుపుల వద్ద వాహన వేగాన్ని తగ్గించాలన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడరాదని, తప్పనిసరి అయితే వాహనాలను నిలుపుదల చేసి మాట్లాడాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేని వాహనదారులకు వాటిని కొనుగోలు చేయించి పంపించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ.రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి పరామర్శ

శ్రీకాకుళం అర్బన్ : శ్రీకాకుళం రూరల్ మండలం లంకాంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రావాడ నారాయణమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి శనివారం పరామర్శించారు. ఆమె కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు టిడిపి నాయకులు రావాడ భాస్కరరావు, ఎంపిటిసి రుప్ప చిట్టిబాబు, మాజీ సర్పంచ్ జామి నాగరాజు, రుప్ప రామ్మూర్తి, గోలివి దశరథ, రాజారావు, అల్లు రమేష్ ఉన్నారు.



సంతకాలను సేకరిస్తున్న దాజు

కవిటిలో సంతకాల సేకరణ

కవిటి: ఉద్దానంలో కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి జనసేన ఆధ్వర్యాన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం కవిటిలో నిర్వహించారు. ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు నేతృత్వంలో నాయకులు, జనసైనికులు కవిటి, కొత్తూరు గ్రామాల్లో ఇంటింటికీ, కిరాణా, పాన్, టిఫిన్ షాపుల్లో తిరిగి కిడ్నీ సమస్య తీవ్రత, లక్ష సంతకాల సేకరణ ముఖ్య ఉద్దేశ ప్రజలకు వివరించి వారి వద్ద సంతకాలు సేకరించారు. జనసేన మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి నాగుల హరి బెహరా, రోకళ్ల భాస్కర్, అంగ సురేష్, దుగాన దివాకర్, రామకృష్ణ, ప్రవీణ్ బెహరా, రాజశేఖర్, ఈశ్వర్ ధనుంజయం, హేమా చలపతి, డి.రాజు, సతీష్, ఇ.రాజు, జగదీష్, నవీన్, చలపతి, బి.ప్రవీణ్, మురళి, రాజు, దేవ, మోహన్ పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి చర్యలు

వెలుగు డిపిఎం శ్రీధర్

ప్రజాశక్తి- పలాస

డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు చేసి సంఘాలను బలోపేతం చేయాలని వెలుగు డిపిఎం జి.శ్రీధర్ అధికారులకు సూచించారు. కాశీబుగ్గ స్త్రీ నిధి భవనంలో వెలుగు అధికారులకు, విఒ అధ్యక్షులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. అలసత్వం వహిస్తున్న సంఘాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అందుకు మహిళలు వివిధ రూపాల్లో వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో గౌరవంగా జీవనం సాగించేందుకే ప్రభుత్వం డ్వాక్రా వ్యవస్థ రూపొందించిందన్నారు. విఒ పరిధిలో సంఘాల లావాదేవీలు ఎప్పటికప్పుడు రికార్డులో పొందుపరచాలన్నారు. సంఘాలకు రుణాలు మంజూరు చేయడంలో సిఎఫ్‌లు కీలకపాత్ర పోషించాలన్నారు. రుణాలు మంజూరు చేసే సమయంలో డ్వాక్రా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ కె.మోహనరావు, ఎపిఎం మల్లేశ్వరరావు, ఎంఎంఎస్ అధ్యక్షులు రాజేశ్వరి, కోశాధికారి వరలక్ష్మి, వెలుగు సిసిలు వెంకటేశ్వరరావు, నాగమ్మ, రేణుక, కళ్యాణి, రామారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

పలాసలో ఉద్రిక్తత

పలాస: పలాస టిడిపి కార్యాలయంలో వద్ద శనివారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. టిడిపి కార్యాలయంలో వద్ద భారీగా పోలీసులు మోహరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై దాడికి నిరసన చేసేందుకు ప్రయత్నించగా నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను టిడిపి కార్యాలయంలో వద్ద నిర్బంధించారు. పుంగనూరులో టిడిపి అధినేత చంద్రబాబుపై దాడి చేయడంతో తమ అధినేతపై జరిగిన ఘటనకు సంఘీభావంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేసేందుకు శిరీష పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ పోలీసులు టిడిపి కార్యాలయంలో ఉన్న శిరీషను నిర్బంధించారు. నిరసన చేయకుండా టిడిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎలాగైనా నిరసన తెలుపుతామని శిరీష కార్యాలయం నుంచి బయటకు వచ్చేసరికి ఆమె చుట్టూ పోలీసులు చుట్టుముట్టారు. కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడంతో కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వరరెడ్డి, సిఐ శ్రీనివాసరావు నిరసనకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో శిరీష తాను ఒక్క దాన్నే కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి నిరసన తెలిపి వస్తానని, అందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. చివరకు డిఎస్‌పి ఉన్నతాధికారులతో మాట్లాడి శిరీషతో పాటు ముగ్గురు నాయకులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. శిరీష గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, టంకాల రవి శంకర్ గుప్త, మల్లా శ్రీనివాసరావు, తమ్మినేని ధనుంజయ, సూరడ మోహనరావు, వడ్డీ యాదగిరి, పుచ్చ ఈశ్వరరావు పాల్గొన్నారు. కాగా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి నవీన్‌లను పోలీసులు ముందుస్తు హౌస్ అరెస్టులు చేశారు.



గౌతు శిరీషను చుట్టుముట్టిన పోలీసులు

అంచనాల తయారీకి పంటకోత ప్రయోగాలు దోహదం

వ్యవసాయ శాఖ ఎడి రజని



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ఎడి రజని

ఆమదాలవలస : పంట కోత ప్రయోగాల వల్ల పంటల అంచనాలు తయారు చేసేందుకు దోహదపడతాయని వ్యవసాయ శాఖ ఎడి బి.రజని అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లుతో, విఆర్‌ఒలతో పంట కోతల ప్రయోగం, ఈ-క్రాపింగ్‌పై శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల వల్ల స్థూల ఉత్పత్తిని లెక్కించుటకు, పంటల ఎగుమతి, దిగుమతి అంచనాలు తయారు చేసేందుకు దోహదపడతాయని అన్నారు. పంట కోత ప్రయోగాలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంట కోత ప్రయోగం వల్ల దిగుబడి, ఎరువుల వినియోగం, ఖర్చులు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ-క్రాప్ నమోదు చేయించుకుంటేనే రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోకపోతే పంటల బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోలు రైతులకు వర్తించదని తెలిపారు. రైతుల వద్దకు వెళ్లి ఈ-క్రాప్‌ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ బెండి గోవిందరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ వేణుగోపాలరావు


పారదర్శకంగా ఓటరు సర్వే

జి.సిగడాం : ఓటరు నమోదు సర్వే పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ వేణుగోపాలరావు సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలతో, బిఎల్‌ఒలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకుల ఓట్లను నమోదు చేయాలన్నారు. రాజకీయ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. ఈ సర్వేలో వాలంటీర్లను భాగస్వాములు చేయొద్దని సూచించారు. ఓటరు నమోదు చేసిన వెంటనే ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఎంపిడిఒనిశ్చల, డిటి ఎన్.నిర్మల, ఆర్‌ఐ రామచంద్రరావు పాల్గొన్నారు.

'లంపీ' నివారణకు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

వర్షాకాలంలో పశువులకు సోకే లంపీ వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోటబొమ్మాళి పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో రామయ్యపేటలో 131 పశువులకు ఉచితంగా లంపీ వ్యాధి నివారణా టీకాలను శనివారం వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టీకాలు నాలుగు నెలల వయసు పైబడిన దూడల నుంచి అన్ని వయసుల పశువులకు వేయాలన్నారు. ఈ వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండి నివారణా టీకాలు వేయాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నారాయణరావు, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

నందిగాం: తమ పరిధిలోని గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పి.తిలక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన శనివారం మండల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జెజెఎం పనులు, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశానికి నిత్యం గైర్హాజరవుతున్న వంశధార అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ శాఖ అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పేరాడ భార్గవి, ఎంపిడిఒ జి.శివప్రసాద్, వైస్ ఎంపిపి లక్ష్మీకాంతం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, తహశీల్దార్ వై.వి.పద్మావతి, పిఎసిఎస్ అధ్యక్షులు మధుసూదనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తిలక్



కొత్తూరు : పౌష్టిహార స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

తల్లి పాలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- కొత్తూరు

తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక బోర సూర్యనారాయణ కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఉప్పడా విమలకుమారి అధ్యక్షతన నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లీబిడ్డలు ఆరోగ్యమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సొంత బిడ్డలు వేలే సూచుకొని పౌష్టికాహారం అందించే బాధ్యత తీసుకోవాలన్నారు. అంతకుముందు అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టిహారం స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పీడీ జయదేవి, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, సూపర్‌వైజర్ సుధారాణి, ఎపిఎం త్రినాథమ్మ, జెడ్‌పిటిసి భాగ్యలక్ష్మి వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు కృష్ణవేణి, రత్నాలు, పేదకోట సాధుబాబు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక కమల కళ్యాణ మండపంలో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఎండయ్య, తహశీల్దార్ పి.సరోజని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి, మండల ఎఒ దానకర్ణుడు, పీడీ విజయభారతి, పాతపట్నం పిఒ విమలారాణి, స్థానిక సూపర్‌వైజర్ అమరావతి, బాలరాజు, ఉదయ్, యోగి పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని అక్కుపురం అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులకు, బాలింతలకు ఎంపిపి కర్నేన దీప సంపూర్ణ పౌషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వియ్యపు విజయలక్ష్మి, పాలవలస, పనుకుపర్త రామన్నపేట, మర్రిపాడు, కొత్తవలస అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని దూగానపుట్టుగలో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ డి.భద్రాచలం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.ఢిల్లీరావు, డి.హేమారావు, బి.రాజారావు, డి.తులసీదాసు పాల్గొన్నారు.

పొందూరు: పొందూరు సెక్టార్ పరిధిలోని స్థానిక గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రం-2లో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ రేగడి లక్ష్మి అందజేశారు.ఎంపిటిసిలు వి.పద్మావతి, ఎ.వాణి, కె.చల్లమాంబ, బి.హారిక, సూపర్‌వైజర్ రమాదేవి, ఎఎన్‌ఎంలు, సచివాలయ మహిళా పాల్గొన్నారు.

జలుమూరు: చల్లవానిపేట ఒకటి సెక్టార్



పొందూరు : ప్రదర్శనను పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మి



కవిటి : కిట్లను అందజేస్తున్న సర్పంచ్ భద్రాచలం

సూపర్‌వైజర్ సీతారత్నం ఆధ్వర్యాన వైస్ ఎంపిపి డోల నాగరత్నం సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, మహిళా పోలీస్ కళ్యాణి, ఎఎన్‌ఎం స్వప్న, ఆశా కార్యకర్త మీనా, కార్యకర్తలు జయలక్ష్మి, మాలతి, కె.ఈశ్వరమ్మ, డి.దమయంతి, ఎస్.విమల, కె.కాంతమ్మ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: చిన్నసాన అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ బోనేల పావని అందజేశారు. కార్యక్రమంలో ఎల్లయ్య, నారాయణరావు, సచివాలయ కానిస్టేబుల్, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

పలాస : మండలంలోని మోదుగులపుట్టి అంగన్వాడీ కేంద్రంలో ఎంపిపి ఉంగ ప్రవీణ బాలింతలకు, గర్భిణులకు సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. టెక్కలిపట్నం సర్పంచ్ పతినిధి పాలిన కృష్ణారావు, వార్డు మెంబరు ఎ.పార్వతీశం, అంగన్వాడీ కార్యకర్త పుణ్యవతి, ఆశాకార్యకర్త ఎం.విజయలక్ష్మి పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి


శ్రీకాకుళం అర్బన్ : ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకాకుళం అర్బన్ : బదిలీ, రేషనలైజేషన్, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాలను తక్షణమే చెల్లించాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నగరంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు శనివారం ధర్నా చేపట్టారు. రెండు నెలలుగా ఉపాధ్యాయులకు, ఎంఇఒలకు జీతాలు చెల్లించడానికి సాంకేతిక కారణాలు ఎదురవుతున్నాయని అన్నారు. అనంతరం డిటి బి.వి.వి.ఎన్.రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పైడి శ్రీరామ్మూర్తి, సదాశివుని శంకరరావు, మండల శాఖ అధ్యక్షులు ఆర్.వి.ఎస్.ఎస్.ప్రసాదరావు, కార్యదర్శి డి.వి.రమణ పాల్గొన్నారు.

ఆమదాలవలస : తహశీల్దార్ కార్యాలయంలో వద్ద నిర్వహించిన ధర్నాలో ఎపిటిఎఫ్ నాయకులు బి.మహేష్, కె.రాజేష్, కె.లక్ష్మీనారాయణ, బి.వేణుగోపాలరావు, జి.వరహానరసింహారావు, బి.వి.రమణ, హెచ్.వి.సత్యనారాయణ, బి.సుందరరావు, ఎ.శివరామకృష్ణ, బి.ముకుందరావు పాల్గొన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ రాజుకు వినతిపత్రం అందజేశారు.

కోటబొమ్మాళి: తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో ఎపిటిఎఫ్ నాయకులు పప్పల భానుమూర్తి, జి.వి.రమణ, చల్ల కేశవరావు, హనుమంతు శివప్రసాద్, సనపల కరుణ్‌కుమార్, దుంపల రామారావు, రోణంకి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిల్లేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు **టి.**కామేశ్వరరావు, జీవనరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

పొందూరు : తహశీల్దార్ కార్యాలయం చేపట్టిన ధర్నాలో ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రమణారావు, డి.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బదిలీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి- పోలాకి

ఇటీవల పోలాకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎస్.అన్నపూర్ణరావుకు అధ్యాపకులు శనివారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బరాటం కృష్ణారావు, ప్రిన్సిపాల్ కె.గోవిందరావు, అధ్యాపకులు ఎం.లలిత, నరసింహారావు, కరిమి రమణ, కరిమి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లైన్‌మెన్‌కు...

వజ్రపుకొత్తూరు : గరుడభద్ర గ్రామ సచివాలయంలో జూనియర్ లైన్‌మేనే డి.శ్రీనివాస్ ఇటీవల నరసన్నపేట బదిలీ అయ్యారు. ఈ మేరకు నాయకులు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామస్తులు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గరుడభద్ర, రాజాం సర్పంచ్‌లు గూడ గిరిజ, పిట్ట గీతారాణి, ఎంపిటిసి పిట్ట సుగుణ, సచివాలయం కన్వీనర్ ఏ.దానేసు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న వాణి తదితరులు

గ్రామీణులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

గ్రామీణ ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నియోజకవర్గం సమన్వయకర్త, జెడ్‌పిటిసి దువ్వాడ వాణి అన్నారు. మండలంలో లింగాలవలసలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఎఒ బొడ్డేపల్లి మీనాక్షి, సర్పంచ్ సంపతిరావు లక్ష్మి, ఎంపిపి ఆట్ల సరోజినమ్మ, ఎంపిటిసి ప్రతినిధి గురుబెల్లి కమలాకర్‌రావు, ఎంపిటిసి మాజీ సభ్యులు సంపతిరావు రాఘవరావు, వైద్యులు శిష్ట గాయత్రి, దుంపల ఇంద్రజ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం సరికాదు

ప్రజాశక్తి- కొత్తూరు

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలింగించడం మాజీ సిఎం చంద్రబాబుకు సరికాదని వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జెడ్‌పిటిసి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా కొత్తూరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులు పరిశీలనకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకుడు టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. హిరమండలం, కొత్తూరు పర్యటనకు వస్తున్న చంద్రబాబు 2017 ఉన్నపళంగా నిర్వాసితులను తరలించారని గుర్తు చేశారు. ఇప్పుడు నిర్వాసితులు గుర్తుకు వచ్చారా అని ఎద్దవా చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు లోతుగెడ్డ. తిరుపతిరావు, సర్పంచ్‌లు కుంచాల రత్నాలు, పి.సాధుబాబు, వై.ధర్మారావు, శ్రీరామఖృష్ణ, వైకుంఠరావు, త్రినాథరావు, అశోక్ పాల్గొన్నారు.

'అమృత్ భారత్'కు పలాస రైల్వేస్టేషన్ ఎంపిక

నేడు వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్థాపన

ప్రజాశక్తి - పలాస

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పలాస రైల్వేస్టేషన్ ఎంపికైంది. ఈ పథకాన్ని ఎంపికైన దేశంలోని 508 రైల్వేస్టేషన్లలో ఆధునికీకరణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా రైల్వే అధికారులు పలాస రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాట్లు చేశారు. ఖుర్దా డివిజన్ పరిధిలోని పలాస రైల్వేస్టేషన్ అభివద్ధికి రూ.23.85 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్‌లోని 1ఎ, 1, 2, 3 ప్లాట్‌ఫారాలను అభివృద్ధి చేయనున్నారు. ప్రధాని శంకుస్థాపన చేస్తున్న సమయంలో రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తిలకించేందుకు టివిలు,


శంకుస్థాపనను తిలకించేందుకు ఏర్పాటు చేసిన టివిలు

కుర్చీలు ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినా ఇబ్బందుల్లేకుండా టార్పాలిన్లతో టెంట్లు వేశారు. ఈ కార్యక్రమానికి ఖుర్దా డివిజన్ నుంచి రైల్వే ఉన్నతాధికారులు హాజరు కానున్నారని స్థానిక రైల్వే అధికారులు తెలిపారు.

ప్రతి సంఘానికి అంతర్గత ఆడిట్ తప్పనిసరి

ఎపిఎం కూర్మారావు


అవగాహన కల్పిస్తున్న ఎపిఎం కూర్మారావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పంచసూత్రాలు పాటిస్తున్న ప్రతి స్వయం శక్తి సంఘానికీ, గ్రామ సంఘాలకు ప్రతినెలా వారి లెక్కలను పారదర్శకంగా ఉండడానికి, సిబ్బంది అంతర్గత ఆడిట్ చేయించాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. పట్టణంలోని మండల మహిళా సమాఖ్యలో ఎంఎంఎస్ అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలూ ఏ-గ్రేడ్‌లో ఉండేటట్లు విఒఎలు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి సంఘమూ గ్రామ సంఘంలో నెలవారి పొదుపు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి వేణమ్మ, కోశాధికారి రేణుక, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెల్ టవర్లు ఏర్పాటు చేయొద్దు

ప్రజాశక్తి- పోలాకి

మా గ్రామానికి దగ్గరలో సెల్ టవర్లు ఏర్పాటు చేయొద్దని పిరువాడ గ్రామస్తులు శనివారం నిరసన తెలిపారు. గ్రామంలో పునాదులు తీసి టవర్ నిర్మాణానికి మెటీరియల్ వేయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామానికి కనీసం 50 మీటర్ల దూరంలో గతంలో జియో టవర్ ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే దాని పక్కనే మళ్లీ ఎయిర్టెల్ టవర్ ఏర్పాటు చేయిటకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొనానరు. ఈ టవర్ల ద్వారా వచ్చే రేడియోషన్‌లో అనేక రోగాల బారిన పడతామని వాపోయారు. రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టవర్ జనరేటర్ వేస్తారని, ఆ శబ్ధం


టవర్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని చూపిస్తున్న గ్రామస్తులు

ఎక్కువగా ఉండటం వల్ల భరించలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి టవర్ ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంత సింహాచలం, గోకవలస మహేష్, దంత ప్రసాద్, ఆకులు సన్యాసి, ఆకులు యర్రయ్య పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

లావేరు : ప్రతి విద్యార్థీ తన పుట్టినరోజు సందర్భంగా గ్రంథాలయాల ఆవరణలో ఒక మొక్కను నాటాలని గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. మనం-మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా శనివారం లావేరు శాఖాగ్రంథాలయం ఆవరణలో మొక్కలను నాటి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పచ్చదనం మన ప్రగతికి సంకేతం అన్నారు. ఊరంతా వనం- ఆరోగ్యంగా మనం. మన చెట్టు, మన నీడ, మన ఆరోగ్యం... మేమంతా మొక్కలు నాటుదాం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. సహాయకులు జి.గడ్డియ్య పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ సూచించారు. మండలంలో గ్రామీణ ఉపాధి హామీ కింద కొఠారిలో గుడియ చెరువు, టి.బరంపురం, కె.శాసనం గ్రామాల్లోనూ ఎంపిపి బోర పుష్ప మొక్కలు నాటారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న సన్యాసినాయుడు

వసతిగృహాల సందర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రతి విద్యార్థీ ఉన్నత స్థితికి చేరుకునేందుకు కష్టపడి చదవాలని న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల, కాంపౌండ్‌లో ఉన్న బిసి సంక్షేమం, సాంఘిక వసతిగృహాలను శనివారం సందర్శించారు. విద్యార్థినులకు అందుతున్న వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే ఆహారం, వంట గది, డైనింగ్ హాల్, డార్మెటరీ, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అంతకుముందు జిల్లా జైలును సందర్శించారు అక్కడి ఖైదీల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్, సంక్షేమాధికారులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎంతో మందిని విద్యాధికులుగా తీర్చిదిద్దిన శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలను మరింత అభివృద్ధి చేయడానికి వీలుగా 1978-81 డిగ్రీ చదువుతకున్న పూర్వ విద్యార్థులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖను శనివారం కళాశాలలో కలిసి రూ.78 వేల చెక్కును పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి, 78-81 బ్యాచ్ విద్యార్థి వివిఆర్ఎస్ మూర్తి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్. సత్యనారాయణ, ఐక్యు ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, జంతు శాస్త్ర అధ్యాపకులు శివాల రవిబాబు పాల్గొన్నారు.

వ్యాపార దృక్పథం లేని వైద్యం అందించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో మెడికల్ మాఫియాను నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి పైడి వెంకటరమణను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజలకు వైద్యం అందించాల్సిన ల్యాబ్‌ల్లో, ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలకు సంబంధించిన ధరల పట్టికను ప్రదర్శించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రూ.వేలాది వసూలు చేస్తున్నారన్నారు. ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు పెద్ద ఎత్తున కమీషన్లు ఇస్తూ కొన్ని రకాల మందులను మాత్రమే మెడికల్ షాపుల్లో, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు రాము, కర్ణ వీరుడు, సాంబ పాల్గొన్నారు.

˘బాబు పర్యటనను అడ్డుకోవడం బాధాకరం

ప్రజాశక్తి- పాతపట్నం

మాజీ సిఎం చంద్రబాబు పర్యటనను పుంగనూరులో పోలీసుల సమక్షంలో అడ్డుకోవడం హేయమైన చర్య అని టిడిపి అధ్యక్షులు పైల బాబ్జీ అన్నారు. పుంగనూరులో జరిగిన సంఘటనకు నిరసనగా మండల కేంద్రంలోని ఎంజిఆర్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘ కాలం పాటు సిఎంగా, ప్రతిపక్ష నాయకుడుగా, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన చంద్రబాబు పర్యటననే దాడి చేస్తే... సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తక్షణమే దాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈయన వెంట టిడిపి యూత్ అధ్యక్షులు శ్రీరామ్ దుర్గాప్రసాద్, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, బోను వెంకటరమణ, బుజ్జి, గొకవలస అశోక్, పి.సాయి, ఉమాశంకర్ ఉన్నారు.

తెలుగు యువత నూతన కమిటీ నియామకం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జైదేవ్ అధ్యక్షతన తెలుగు యువత కమిటీని శనివారం నియమించారు. రాష్ట్రానికి, టిడిపికి యువత పాత్ర చాలా కీలకమని, ప్రభుత్వం యువతకు చేస్తున్న మోసాలను యువతకు తెలియజేసి చైతన్య పర్చాలని కోరారు.